సిద్ధాంతమయిన వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY




20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



బుధవారం 22-05-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 44 రూ॥ 6.00




కుర్చీలో కూర్చున్నప్పుడు
అహం

దొరికినప్పుడు
మహానటులను మించిన నాటకం

# దొరికేదాక సుద్దపూసలు!

# దొరికినంక ఎడ్డిపూసలు!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

అధికారులమని అహంకారం.

- మాకంటే ఎవరు గొప్ప అని గర్వం.
- ప్రజలంటే లెక్క లేని తనం.
- ఆఫీసులకు వెళ్తే చిన్నచూపు చూడడం.
- ప్రతి పనికి లంచం...లంచం.
- సంతకానికి బేరం లేని ప్రతి ఫలం.
- పేదలైనా సరే లక్షలిస్తేనే కనికరం.
- పట్టు పడితే అమాయక ముఖం.
- వెక్కివెక్కి ఏడ్వడం...
- అయినా అవినీతి బుద్ది మానం.
- ఎంత మంది పట్టుబడుతున్న అధికారుల్లో కనిపించని భయం.
- మహా నటులను మించిన నాటకం.
- మాకేం తక్కువ అన్నట్లుపట్టుబడుతున్న మహిళాధికారులు.
- మేమేం తక్కువ అన్నట్లు లంచాలు తీసుకుంటున్నారు.

హైదరాబాద్,నేటిధాత్రి:

లంచం ఇవ్వడం..పుచ్చుకోవడం రెండూ నేరమే! ఈ విషయం అధికారులకు తెలుసు. కాని లంచం తీసుకోకుండా పనిచేయలేనంత స్థాయికి చేరుకున్నారు. అయితే అందరు అధికారులు అలా లేరు. కాని కొంత మంది మూలంగా మొత్తం వ్యవస్థ భ్రష్టుపట్టిపోతోంది. పైగా దొరికినప్పుడు కదా? అని అలవాటు చేసుకున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత దొంగలు దొరికిపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అవినీతికి బాగా అలవాటు పడిన అధికా రులు, ఇప్పుడు కూడా అదే కొనసాగించాలని చూస్తున్నా రు. అదేంటో గాని గత ప్రభుత్వ హాయాం ప్రెండ్లీ రిలేషన్ పేరుత వారికి విపరీతమైన స్వేచ్ఛనిచ్చింది. దాన్ని అధికారులు దుర్వినియోగం చేశారు. ఇంతలో రాష్ట్రంలో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవ డం, ధరణి



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

లాంటివి రావడంతో అధికారుల పంట పండింది. రాష్ట్రంలో పడావు పడి వున్న భూములు సాగులోకి రావడం పెద్ద ఎత్తున జరిగింది. ఏ మాట కామాటే చెప్పుకోవాలి. తెలంగాణ వచ్చిన తర్వాత సాగు నీటి వ్యవస్థలో పెద్దఎత్తున మార్పులు వచ్చాయి. మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం వంటివాటితో నీటి సౌలభ్యం పెరిగింది. రాష్ట్రంలో వ్యవసాయ విప్లవం వచ్చింది. దాంతో భూములకు రెక్కలొచ్చాయి. ఒక రకంగా చెప్పాలంటే దేశంలోనే అత్యంత ఖరీదైన భూమి తెలంగాణగా మారింది. కేసిఆర్ తెచ్చిన భూ లెక్కలు, వాటి స్థిరీకరణ వంటి వాటి కోసం తెచ్చిన ధరణ అధికారులకు కల్పవృక్షమైంది. దానికి తోడు పెద్దఎత్తున భూముల లావాదేవీలు పెరిగాయి. హైదరాబాద్ విస్తరించింది. రాష్ట్రంలోని ఇతర పట్టణాలు విస్తరించాయి. జిల్లాల సంఖ్య పెద్దఎత్తున పెంచడం, పరిపాలన మరింత చేరువ కావడంలో ఆయా నగరాల్లోనే కాకుండా, పల్లెల్లో కూడా భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. రిజిస్ట్రేషన్ వల్ల పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకుంటుందని గత ప్రభుత్వం అటు రెవిన్యూ, ఇటు రిజిస్ట్రేషన్ శాఖలకు పని విభజన వల్ల కూడా మరింత దోపిడీ పెరిగింది. భూమలు విషయంలో సంతకాలకు,పాస్ బుక్కుల పేరు మీద లక్షలు దోచుకునే అవకాశం ఏర్పడింది. దాంతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని శాఖల్లోనూ అవినీతి పెరగానికి ఆస్కారమేర్పడింది. రెవిన్యూ నుంచి మొదలు అన్ని శాఖల్లో కొంత మంది అధికారుల ఆదాయం చూసి, ఇతర శాఖలు కూడా మాకేం తక్కువ, మేమేం తక్కువ..మేమెందుకు దోపిడీ చేయొద్దన్నంతగా అవినీతికి పాల్పడం అలవాటు చేసుకున్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో అధికారులు ఎంత పెద్ద అవినీతి చేస్తున్నారని ఎన్ని పిర్యాధులు అందినా పట్టించుకున్నవారు లేరు. పైగా మీడియా వార్తా కథనాలు రాస్తే తిరిగి వారి మీదే కేసులు నమోదు చేసే స్థాయికి చేరుకున్నారు. దాంతో మీడియా కూడా కొంత చూసీ చూడనట్లు వ్యవహరించింది. కాని రాష్ట్ర పాలనలో మార్పు వచ్చింది.

## బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ వచ్చింది.

అయితే మళ్లీ బిఆర్ఎస్ వస్తే తమ ఆటలు సాగవని కొత్త ఎత్తుగడ వేసిన ఉద్యోగులు ఈసారి మార్పులో వారు కూడా పాలు పంచుకున్నారు. దోపిడీకి మరింత తెగబడ్డారు. ఈ శాఖ, ఆశాఖ అన్న తేడా లేకుండాపోయింది. రెవిన్యూ, మున్సిపల్, విద్యాశాఖ, రిజిస్ట్రేషన్, ఆఖరుకు వైద్య శాఖలో కూడా పెద్దఎత్తున అవినీత చోటు చేసుకుంటోంది. కారణం అధికారుల్లో విపరీతమైన అహంకారం పెరిగిపోయింది. కార్యాలయాలకు వచ్చిన ప్రజలు ఎంత చిన్న చూపు చూస్తున్నారంటే మాటల్లో చెప్పలేనంత ఘోరంగా వుంటోంది. ఒక తహసిల్దార్ తన కార్యాలయంలో ఫోన్ మాట్లాడుకుంటూ కాలక్షేపం చేస్తుంటాడు. బైట ఎంతో మంది ఆయన కోసం నిరీక్షిస్తుంటారు. అయినా ఆయన పిలుపు రాదు. అదేమంటే బిజీగా వున్నారు. పై అధికారులతో మాట్లాడుతున్నారు. ఇక వారంలో కార్యాలయానికి వచ్చేది ఎన్ని రోజులన్నది ఎవరూ చెప్పలేరు. సమీక్షల పేరుతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని, లేకుంటే ఆర్డీవోతో సమావేశంలో వున్నారనే సమాదానాలు ఎక్కువగా వినేలా చేస్తారు. దాంతో పనుల కోసం తిరిగి తిరిగి వేసారిన వాళ్లు అక్కడున్న అటెండర్లకు సమాచారమిస్తారు. అప్పుడు అయ్యవారు కనికరిస్తారు. లేకుంటే అధికార పార్టీ నాయకులు చెప్పింది చేస్తారు. ప్రజలకు దర్జాగా అన్యాయం చేస్తారు. పై స్థాయి నుంచి కింది స్థాయి దాకా అవినీతి మరక లేని అధకారులు చాల తక్కువ. దొరికిన వాళ్లు మాత్రమే దొంగలు. కాని దొరక్కుడా అతి జాగ్రత్తపరులుగా చెలామణి అవుతున్నవారు చాలా మంది వున్నారు. అయితే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరింత రెచ్చిపోతున్నారు. దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా సంపాదనకు ఎగబడుతున్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి వాటిని ఉపేక్షించే ప్రస్తక్తి లేదని ఇప్పటికే ప్రకటించారు. ప్రజా పాలనతో అవినీతికి ఆస్కారం లేదని చెప్పినా అధికారులు వినడం లేదు. గతంలో ఏసిబి స్పందన అంతంత మాత్రంగా వుండేది. ఇప్పుడు ఏసిబి మరింత దూకుడు పెంచింది. అయినా ఇది సరిపోదు. ఇంకా దూకుడు పెంచాలి. అవినీతి పరులను పట్టుకోవాలి. ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలి.

## నిత్యం ముగ్గురు నలుగురు అధికారులు పట్టుబడుతున్నారు.

అయినా ఎవరూ భయపడడం లేదు. కేసులౌతాయన్న భయమే కనిపించడం లేదు. జైలు జీవితం అనుభవించాల్సివస్తుందన్న ఆందోళనే లేదు. ఎలాగూ బెయిల్ వస్తుంది. మళ్లీ బైటకు వస్తాం. వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటాం. ఎంత ఖర్చైనా పెట్టుకుంటాం. మళ్లీ అవినీతితో పెట్టిదానికి పదింతలు సంపాదించుకుంటామన్న నమ్మకం అదికారుల్లో పెరిగిపోయింది. అసలు ఏసిబి అంటేనే ఒక రకంగా పోలీసు వ్యవస్థతో సమానం. వాళ్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న తర్వాత మళ్లీ విచారణల పేరుతో కాల యాపనలు చేయడం ద్వారా అవినీతి అదికారులకే మేలు జరుగుతోంది. చివరికి కోర్టులో కేసులు నిలబడం లేకుండాపోతున్నాయి. పట్టుకోవడం వరకే మా పాత్ర..తర్వాత మాకు సంబంధం లేదకునే అలసత్వం ఏసిబిలో కూడా కనిపిస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏసిబి పట్టుకున్న తర్వాత కూడా మళ్లీ అధికారులకు ఉద్యోగాలు ఎలా వస్తున్నాయి? అన్నదానికి ఎవరి వద్దా? సమాధనం లేదు. అందుకే అధికారులు భయపడంలేదు. ఏసిబికి పట్టుబడడం కూడా వెకేషన్ టూర్‌లాగా మారిపోయింది. ఎందుకంటే కోర్టు ద్వారా తిరిగి ఉద్యోగం తెచ్చుకోవడమే కాకుండా, ఇంట్లో కూర్చున్నన్ని రోజులు జీతాలు కూడా అందుతాయి. దాంతో పని చేయాల్సిన అవసరం లేదు. జీతం నష్టం జరిగే అవకాశం అసలే లేదు. అందుకే అందిన కాడికి దండుకోవడం అలవాటు చేసుకున్నారు. రోజూ జేబు నిండకుండా ఇంటికి పోవడం లేదు. ముఖ్యంగా రైతులను అధికారులు వేధిస్తున్న తీరు అమానుషం. ఆ మధ్య ఓ మహిళ రెవిన్యూ కార్యాలయ గుమ్మానికి తాలిబొట్టు వేలాడ దీసినా న్యాయం జరగలేదు. అలాంటి వ్యవస్థలో వున్నందుకు ఈ సమాజమే సిగ్గు పడుతుంది.

## ఉద్యోగ వ్యవస్థలో మహిళలు వుంటే అవినీతికి ఆస్కారం వుండదని అందరూ అనుకునేవారు.

కాని అదేంటో ఇటీవల పట్టుబడుతున్న అధికారుల్లో ఎక్కువ శాతం మహిళలలే కావడం గమనార్హాం. ఇలా ఎందుకు జరుగుతోందన్నది ఆలోచించాల్సిన అవసరం వుంది. ఎందుకంటే మేమేం తక్కువ అవినీతి చేయడంలో అనుకుంటున్నారా? లేక మమ్మల్ని ప్రశ్నించేందుకు ఎవరికీ ధైర్యం వుండదన్న భరోసాతో చేస్తున్నారా? అర్ధం కావడంలేదు. ఓవైపు అవినీతికి పాల్పడుతూ, మీడియాలో వార్తలు వస్తే తమ మనోభావాలు దెబ్బతీ స్తున్నా రంటూ లీగల్ నోటీసులు కూడా పంపించేస్థాయికి చేరుకుంటున్నారు. ఒకప్పుడు మీడియాలో అదికారుల గురించి వార్తలు వస్తే అధికార వర్గాలన్నీ అలెర్టుయ్యేవి. కాని ఇప్పుడు మీడియాకే లీగల్ నోటీసులు పంపించు అని సలహాలిచ్చేదాకా చేరుకున్నారు. అవినీతిని ఒకరునొకరు ప్రోత్సహించుకుంటున్నారు. వాటాలు పంచుకుంటున్నారు. పట్టుబడినా నష్టమేమీలేదు. మళ్లీ మన కొలువు మనకు వస్తుంది. లేకుంటే సంపాదించుకున్నది వుండనే వున్నది అనేదాకా వెళ్తున్నారు. కోట్లు సంపాదించుకుంటున్నారు. పట్టుబడితే సుద్దపూసలుగా ముఖం పెడుతున్నారు.

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

బుధవారం 22-05-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 44 రూ॥ 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




## ఘనంగా రాజీవ్ వర్ధంతి

### నివాళి అర్పించిన సీఎం రేవంత్ తదితరులు

హైదరాబాద్,నేటిధాత్రి:
రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రధానిగా ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. నగరంలోని సోమాజిగూడలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రగీతం సిద్ధం



- అందెశ్రీ రాసిన గీతంలో స్వల్ప మార్పులు
- సంగీత దర్శకుడు కీరవాణి కంపోజ్
- జూన్2న దశాబ్ది ఉత్సవాల్లో ఆవిష్కరణ
- గీతాన్ని విని ఓకే చెప్పిన సిఎం రేవంత్



హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర గీతంపై ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రాసిన గీతాన్ని స్వల్ప మార్పులతో స్వరపరిచారు. తెలంగాణ అవతరణ జరిగి పదేళ్లు కావస్తున్నందున పదేళ్ల సంబరాల్లో భాగంగా జూన్ 2వ తేదీన ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతో ఈ గీతాన్ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతానికి కొన్ని మార్పులు చేశారు. ఒకటిన్నర నిమిషం నిడివిలో ఈ గీతం సిద్ధం అవుతోంది. సినీ సంగీత దర్శకుడు కీరవాణితో ఈ పాటను రేవంత్ ప్రభుత్వం కంపోజింగ్ చేయించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న.. ఇంతవరకు రాష్ట్రం గీతం లేకుండా పోయింది. గతంలో జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం గీతంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా తీసుకు రానున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర గీతం ఉండాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతంలో అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతాన్ని అమోదిస్తూ కేబినెట్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే తెలంగాణ ఉద్యమం కంటే ముందు ఈ గీతాన్ని రచించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే ఆ గీతం రాసిన అందెశ్రీకి కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం సూచించింది. అందులో భాగంగా అందెశ్రీ ఈ గీతంలో మార్పులు చేసి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం అమోదముద్ర వేసింది. ఆ గీతాన్ని సినీ సంగీత దర్శకుడు కీరవాణితో కంపోజింగ్ చేశారు. జూన్2న రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో.. ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలం గాణ ప్రభుత్వం భావిస్తుంది. ఈ కార్యక్రమానికి సోనియా గాంధీని చీఫ్ గెస్ట్‌గా పిలవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నది. నిన్న నిర్వహించిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సోనియాగాంధీ చేతుల మీదుగా తెలంగాణ గీతాన్ని విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం రచయిత అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తెలంగాణ గీతాన్ని వినిపించారు. ఈ గీతం చాలాబాగుందని రేవంత్ కితాబిచ్చారు. అయిదారు చరణాలతో పూర్తి గీతం ఉంటుంది. ఇందులో ఉన్నటువంటి రెండు చరణాలను మాత్రమే రాష్ట్రం గీతంగా ప్రకటించారు. ఈ రెండు చరణాల్లో తెలంగాణ అవిర్భావం ఎలా జరిగింది, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుకొచ్చేలా రాష్ట్ర గీతం ఉండనున్నది. జూన్2న రాష్ట్ర ప్రజలకు అంకితం చేయనున్నారు. ఆ తర్వాత రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక సమావేశాల సమయాల్లో తెలంగాణ గీతాన్ని ఆలపించే అవకాశం ఉంది.



## టాలీవుడ్‌లో రేవ్ పార్టీ కలకలం

- తెలుగు నటి హేమ పాల్గొన్నట్లు ఆధారాలు
- బెంగళూరు సిటీ కమిషనర్ దయానంద్ వెల్లడి
- డ్రగ్స్ నిర్మూలనలో కఠినంగా వ్యవహరిస్తామన్న మంత్రి
- బెంగళూరు రేవ్ పార్టీతో హైదరాబాద్ పోలీసుల అప్రమత్తం
- ఫామ్‌హౌజ్ ఓనర్లకు హెచ్చరికలు జారీచేసిన పోలీసులు

బెంగళూరు/హైదరాబాద్,నేటిధాత్రి:
రేవ్ పార్టీ టాలీవుడ్‌లో కలకలం సృష్టిస్తోంది. నగర శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో తెలుగు నటి హేమ

8లో


## నేనే పాపం ఎరగను..మొర్రో

- ఇంట్లో బిర్యానీ చేయడమెలా
- మరో వీడియోతో పలకరించిన నటి హేమ

8లో



హైదరాబాద్,నేటిధాత్రి:
బెంగళూరు శివారు రేవ్ పార్టీలో తాను లేనని బుకాయిస్తూ సోమవారం వీడియో విడుదల చేసన నటి హేమ, తాజాగా మరో వీడియోను విడుదల చేసారు. తాను హైదరాబాద్ ఇంట్లోనే ఉన్నట్లుగా ఓ



## సీఎంపై రైతుల ఆగ్రహం

### రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సూర్యాపేట,నేటిధాత్రి:
ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై

8లో

## రైతు భరోసా లేనట్లే..!



మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య ఇదీ..

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి రైతులను

8లో


## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం లేకుండా చూస్తాం

హైదరాబాద్,నేటిధాత్రి:
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం జరుగకుండా చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని తెలిపారు. వాతావరణ శాఖ సూచనలను రైతులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులకు సూచించారు.
వర్ష సూచనపై రైతులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. తడిచిన ధాన్యం కూడా కొంటామని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. కాగా, దొడ్డు వడ్ల బోనస్ గురించి ఎన్ని సార్లు అడిగినా డిప్యూటీ సీఎం మాట మార్చి సన్న వడ్లకే బోనస్ ఇస్తామంటూ తెలిపారు.



## ఇది యూటర్న్ ప్రభుత్వం

### కాంగ్రెస్ సర్కార్‌పై మన్నె క్రిశాంక్ సెటైర్




హైదరాబాద్ ,నేటిధాత్రి:
ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఒక్క ఫ్రీ బస్సు

8లో

## బోనస్ పథకం..బోగస్

### ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

8లో

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. రైతు వ్యతిరేక పాలన అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. ప్రచారంలో ప్రతిగింజకు బోనస్ అని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అంటారా? అని ప్రశ్నించారు. ఇది




# గొంతు విప్పి ప్రశ్నించేటోళ్లు, నిలదీసేటోళ్లు కావాలి



- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థితో.. ఆ ఇద్దరు మంత్రులకు ఎసరు : కేటీఆర్
- 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు.. నిరుద్యోగ భృతి ఊసే లేదు : కేటీఆర్
- మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు..
- ఐదు నెలల్లోనే ఐదేండ్ల అపఖ్యాతిని మూటగట్టుకుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నల్లగొండ,నేటిధాత్రి:
కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థితో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో మిగతా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఎసరు తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
తెల్లారి లేస్తే బూతులు, పెద్ద వాళ్లను తిట్టడం, బెదిరించడం,

8లో



8లో

## సత్తా ఉన్న వ్యక్తులు మీరు

- దేశ, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పే సత్తా ఉన్న వ్యక్తులు మీరు. కాబట్టి మేధావి అయిన రాకేశ్ రెడ్డికి ఓటు వేయాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్



8లో

## అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

- సన్నవరికే ఇస్తామనడం సరికాదాదు
- మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్

## దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణం



- వరి ధాన్యానికి 500 బోనస్ అన్నారు
- ఇప్పుడేమో సన్నవడ్లకే అంటు న్నారు : ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో వరికి చెల్లించే బోనస్ అంశం తీవ్ర దుమారం రేపుతోంది. సన్నం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడంతో విపక్షాలు దీనిపై విమర్శలకు పదను పెట్టాయి. ఇదే అంశంపై విపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మేనిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్యే హరీశ్ రావు గుర్తుచేశారు.

8లో

## నర్సింగ్ ఉద్యోగులకు జీతాలు లేవు

### వెంటనే చెల్లించాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,నేటిధాత్రి:
కొత్తగా నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు నాలుగు నెలలుగా జీతాలు లేవని

8లో


నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
22-05-2024 బుధవారం

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

**హసన్‌పర్తి, నేటిధాత్రి:** వర్దన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండలం అనంతసా గర్ గ్రామంలో వర్దన్నపేట శాసనస భ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు భారతర త్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బం గా చిత్రప టానికి నివాళులు అర్పించిన మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి. వై ఎస్ ఎం పి పి బండ రత్నాకర్ రెడ్డి కిసాన్ సెల్ అధ్యక్లులు వ ట్టే శ్రీనివాస్ రెడ్డి, చంటి రెడ్డి , ఎస్సి సెల్ అద్యక్లులు రామంచ దయాకర్, సాయిలు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## నిరాడంబరంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు నిరాడంబరంగా నిర్వహించారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.భారత ప్రధాన మంత్రుల్లో దేశాన్ని ముందుకు నడిపించిన ప్రధానుల్లో ముందు వరసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఒడ్నాల శ్రీనివాస్, గోపతి రాజయ్య,పుర వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,అఫ్జల్ లాడెన్, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, యాకూబ్ అలీ, ఆకుల రాజన్న, గోపతి భానేశ్,పలిగిరి కనకరాజు,బింగి శివ కిరణ్, పుల్లూరి కల్యాణ్, మహిళా నాయకురాళ్ళు రాజేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్యామల చెరువులో అక్రమ నిర్మాణాన్ని తొలగించిన అధికారులు



**నేటి ధాత్రి వార్త కథనంతో స్పందించిన అధికారులు**

**హసన్ పర్తి, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం శ్యామల చెరువులో అక్రమ కట్టడాల నేటి ధాత్రి కథనం వార్తకి ప్రతి స్పందనగా కూల్చివేస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీనివాస్, శ్రీకాంత్ వారి సిబ్బంది తదితరులు పాల్గొని అక్రమ కట్టడాలు గవర్నమెంట్ జే సీ బీ సహాయంతో అక్రమ కట్టడాలను తొలగించడం జరిగింది. గ్రామస్తులు ఆకుల కుమార్, చింత లక్ష్మన్, బూర శరత్, నాతి సమ్మయ్య, బూర రాంరాజ్, బూర రామకృష్ణ (కిట్టు), సంగాల నాగరాజు, బేతల్లి యాకయ్య, ఉప్పు ప్రభాకర్, గడ్డం భగత్, చల్ల సంతోష్, నాతి రమేష్, వల్లాల శ్రీధర్, పప్పుల రమేష్ ల సహ కారంతో ఈ శ్యామల చెరువులో కట్టడాలను కూల్చడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి మాట్లాడుతూ మా దృష్టికి వచ్చిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులకు గ్రామస్తులు మద్దతుగా నిలుస్తున్నారు అలాగే ఎవరైనా అక్రమంగా కట్టడాలు నిర్మిస్తే కలెక్టర్ సహకారంతో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కథనానికి స్పందన నేటిధాత్రి కథనానికి స్పందన




## కేటీఆర్ పట్టభద్రుల సభను విజయవంతం చేయాలి

▶▶ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లా పరిధిలో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీచేస్తున ఏనుగుల రాకేశ్ రెడ్డి గెలుపుకు మద్దతుగా నర్సంపేట పట్టణంలోని స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల సమావేశానికి బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఐటి పరిశ్రమ శాఖ మంత్రి కల్వకుట్ల తారక రామారావు (కేటిఆర్ ) హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పలువురు గ్రాడ్యుయేట్స్ లను కలిసి ఓటు అభ్యర్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బుదవారం జరిగే నర్సంపేట నియోజకవర్గ ప్రతీ గ్రాడ్యుయేట్స్ హాజరుకావాలని పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు.బుదవారం ఉదయం 10 30 గంటలకు నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలోని విద్యార్థి, ఉద్యోగ, మేధావి వర్గానికి చెందిన పట్టభద్ర ఓటర్లు హాజరుకావని కోరారు.ఈ కార్యక్రమంలో అర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, పట్టణ కమిటీ భాద్యులు పట్టణ యూత్ అధ్యక్షులు దుశ్యంత్ రెడ్డి, కౌన్సిలర్ నాగిషెట్టి పద్మ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, అనుబంధ కమిటీ భాద్యులు, క్లస్టర్ భాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తాడిశెట్టి క్రాంతి కుమార్ కి మద్దతుగా ప్రచారం

**హసన్ పర్తి, నేటిధాత్రి:** ఈ నెల 27 న జరుగబోయే సార్వత్రిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా స్వతంత్ర అభ్యర్థి తాడిశెట్టి క్రాంతి కుమార్ కి మద్దతుగా పలువురు ప్రచారం నిర్వహించారు. హన్మకొండ, భీమరం పలు పాఠశాలలో ఉన్న పట్టభద్రుల ను కలిసి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 33 వ నంబర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమం లో పీసరి ప్రసన్న, పరుష నాగలక్ష్మి, నలుముల సంజయ్, మామిడి రాఖీ, ఏతుపతి నితిన్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రారంభమైన మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలు

**శాయంపేట నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరుశతాబ్దాలు చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం వేద మంత్రో చ్చారణల మధ్య ఘనంగా ప్రారంభం అయింది.ఈరోజు అంకురారోహణము విశ్వక్సేన ఆరాధన రక్షాబంధన పూజ యాగ్నీకులు వీరవెల్లి వేణుగోపాలాచార్యులు అర్చ కులు ఆరుట్ల కృష్ణమాచారి పూజ హెూమం నిర్వహించి నారు అనంతరం ధ్వజారోహం గరుడ పటం ఎగరవేసినారు తర్వాత గరుడ ముద్ర ప్రసాదాలు సంతానం లేని దంపతులకు భక్తులకు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్రెనారెడ్డి కృపాకర్ రెడ్డి దిడ్డి రమేష్ గన్ను వేణుగోపాల్ కాంబత్తులప్రకాష్ అనుకారి అశోక్ గొట్టిముక్కుల చంద్రప్రకాష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అనుమతిలేని ఏకశిలా జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి




**నేటిధాత్రి, వరంగల్,** వరంగల్ జిల్లా పోచమ్మమైదాన్ వేణురావు కాలనీలో అనుమతి లేకుండా నడుస్తున్న ఏకశిల జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి అని ఏ.ఐ.ఎస్.బి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి నాయకులు రోహిత్, ప్రవీణ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా నగర నడిబొడ్డున దర్జాగా ప్రజలను మోసం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఏకశిలా యాజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా నడుస్తున్న ఏకశిలా బ్రాంచ్ ను వరంగల్ జిల్లా డి.ఐ.ఈ.ఓ తక్షణమే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వరంగల్ వేణురావు కాలనీకి చెందిన ఏకశిలా బ్రాంచ్ లో తమ పిల్లలకు అడ్మిషన్ తీసుకొని తమ పిల్లల భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని వారు కోరారు. తక్షణమే విచారణ చేపట్టి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఈ బ్రాంచ్ ను సీజ్ చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్, నితిన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థుల పట్ల వివక్షత చూపిస్తున్న వరంగల్ డిఎస్సిడిఓ

**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా పరిధిలోని షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థుల కోసం 2024 -2025 విద్యా సంవత్సరం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా అర్హులైన 1,3,5, తరగతి విద్యార్థుల కోసం లక్కీ డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంబంధిత జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, జారీ చేసినప్పటికీ, వరంగల్ జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ అధికారి (డిఎస్సిడిఓ) ఇప్పటివరకు పత్రిక ప్రకటన జారీ చేయకపోవడం దళిత విద్యార్థుల పట్ల వివక్షత చూసినట్లేనని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ ఆరోపించారు. హన్మకొండ జిల్లా, జనగామ ములుగు మహబూబాబాద్ ఇతర జిల్లా అధికారులు సంబంధిత విద్యార్థుల యొక్క సర్టిఫికెట్లు తయారు చేసుకొని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రతీక ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. కానీ వరంగల్ జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ అధికారి నేటి వరకు కూడా పత్రిక ప్రకటన ఇవ్వకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని కోరారు.దళిత విద్యార్థుల పట్ల వివక్షత చూపిన వరంగల్ జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆ సంఘ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాహుల్, ప్రసాద్, రఘు, శ్రీధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తాడిశెట్టి క్రాంతి కుమార్ కి మద్దతుగా సమావేశం

**హసన్ పర్తి, నేటిధాత్రి:** హన్మకొండ లో జరిగిన ఒక సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి తాడిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలు ఒక ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతుంది. గత 10 సంవత్సరాలుగా కొనసాగిన కెసిఆర్ దుష్ట పాలనను అంతం చేసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న తరుణంలో జరుగుతున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రత్యేకతను సంతరించుకుంది. పెద్దల సభలో కూర్చోవాల్సింది ఎవరు? ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన 119 ఎమ్మెల్యేలు ఉండగా శాసన మండలితో పని ఏముంది? అసలు పెద్దల సభగా పిలువబడే శాసన మండలి ఎందుకు? అనే ముఖ్యమైన విషయాలు కూడా రాష్ట్ర ప్రజలకు తెలియని స్థితిలో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రత్యక్ష రాజకీయాలు అవినీతిమయమై, ప్రజల సమస్యలను కనీసంగా కూడా పట్టించుకోని నేటి స్థితిలో పెద్దల సభలో మేధావులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ప్రవేశించి ప్రజల సమగ్ర అభివృద్ధికి సూచనలు ఇచ్చి, చట్టాలు చేపించి ప్రజల అభివృద్ధికి కృషి చేయడం కోసం ఈ శాసన మండలి ప్రముఖ పాత్ర వహిస్తుంది. అలాంటి సభలో కూడా అలవికాని వాళ్ళు పోటీలో ఉన్నారు. ఇలాంటి గంభీరమైన పరిస్థితుల్లో జరిగే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పోరాటయోదుడు, నిగర్వి, విద్య, వైద్య, ఉపాధి రంగాల పట్ల ప్రత్యేక విజన్ కలిగిన తాడిశెట్టి క్రాంతి కుమార్ కు బుద్ధిజీవులు, శ్రామికులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున మద్దతు పలకాల్సిన అవసరముంది. ఈ సమావేశాన్ని 23-05- 2024 న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నందున ఇట్టి సమావేశానికి అందరూ విచ్చేసి మీ అభిప్రాయాలు తెలిపి తాడిశెట్టి క్రాంతి కుమార్ కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.




## ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

♦ ఏఐఎఫ్డిఎస్ నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్తా నాగరాజు.

**నర్సంపేట, నేటిధాత్రి:** చదువుల పేరుతో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూల్ చేస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐఎఫ్డిఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మమార్తా నాగరాజు అన్నారు.ఏఐఎఫ్డిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కుతూ ఇష్టానుసారంగా అధిక పీజులకు పాల్పడుతూ, యూనిఫామ్స్ అక్రమంగా అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. పర్మిషన్లు లేకుండా సమ్మర్ క్లాస్ ల పేరుతో పాఠశాలలో మార్కుల శాతం రాకున్న ఎక్కువగా వచ్చినట్లు కలపత్రాలు తయారుచేసి గ్రామాలలో పంచుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న బిట్స్ పాఠశాలలు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్,మంటిస్సోరి, డఫోడిల్స్,మదర్స్ లాండ్ స్కూల్,విజ్డమ్ హై స్కూల్ లతో పాటు పలు ప్రైవేట్ స్కూల్ లపై దృష్టి పెట్టాల్సిన విద్యాశాఖ అధికారులు ఏమాత్రం కనీసం స్పందించకపోవడం వలన మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు మా ఇష్టం అన్నట్లుగా ఫీజులు వసూలు చేస్తామని యాజమాన్యాలు బదాయిస్తున్నయని నాగరాజు ఆరోపించారు. జీవో నెంబర్ 46 తుంగలో తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్న ఉన్నత విద్యా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వంశీ, ఈశ్వర్, రాకేష్, బన్నీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగిఉన్న ట్రాక్టర్ ను ఢీకొట్టిన లారీ

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామస్టేజి వద్ద సోమవారం రాత్రి తిర్మలాపూర్ గ్రామంలోని కారుపాకలపల్లె నుండి కరీంనగర్ మార్కెట్ కు మామిడికాయల లోడుతో ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నా క్రమంలో దేశరాజుపల్లి గ్రామ స్టేజి వద్దకు రాగానే ట్రాక్టర్ పంచర్ కావడంతో డ్రైవర్ పక్కకు ఆపి జాగ్రత్తలు తీసుకుంటున్న క్రమంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలకొండ గ్రామ చెరువులో నుండి ఇటుక బట్టీల కోసం (బద్దిపల్లి గ్రామానికి మట్టి తరలిస్తున్న)కరీంనగర్ వైపు వస్తున్న లారీ(నెంబర్ టీఎస్ 02యుసి 2525) ట్రాక్టర్ ముందు భాగం ఢీకొన్న క్రమంలో లారీ యొక్క రెండు చక్రాలు ఊడిపోయి పాల ట్యాంకర్ ను ఢీ కొట్టింది. లారీ ముందు భాగంలోని రెండు చక్రాలు ఊడిపోయి ప్రధాన రహదారిపై ఉండడంతో పోలీసులు తెల్లవారే దాకా అక్కడే ఉండి అనంతరం భారీ క్రేన్ సహాయంతో లారీని రోడ్డు పక్కకు తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చేశారు. ఈప్రమాదంలో ట్రాక్టర్, పాలట్యాంకర్ ప్రమాదానికి గురయ్యాయి. ఈనెల 21న ఇదే స్థలంలో అతివేగంతో ఓకారు, ట్రాక్టర్ ను ఢీకొన్న ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందడం జరిగినది. ఈఘటనలే కాకుండా ఇదే స్టేజి వద్ద ప్రతిరోజు ఏదో ఒక ప్రమాద సంఘటన జరుగుతూనే ఉంది. కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వెదిర ఎక్స్ రోడ్డు నుండి వెలిచాల ఎక్స్ రోడ్డు వరకు ప్రమాదాలకు నిలియంగా మారింది. అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న నాలుగు వాహనాలను సోమవారం రోజు ఉదయం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని రామడుగు పోలీసులకు అప్పగించారు. ఈరోడ్డుపై ప్రతినిత్యం అక్రమంగా రవాణా చేస్తున్న మట్టి వాహనాలు జిల్లా కేంద్రానికి వెళుతున్న పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అతి వేగంతో ప్రతినిత్యం ఏదో ఒక ప్రమాద సంఘటన జరుగుతున్న రామడుగు పోలీసులు మాత్రం ఆకస్మిక తనిఖీలు చేయకుండా వదిలిపెడుతున్నారన్న విమర్శలు మండలంలోని ప్రజలలో పెద్ద ఎత్తున వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఈవిషయంలో జిల్లా పోలీస్ అధికారులు



దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

▶▶యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల మహేష్ గౌడ్

**గణపురం, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు తీన్మార్ మల్లన్న అంటేనే పేదవాడు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు ఎన్నో అవంతరాలు అడ్డంకులు ఎదురైన ప్రజల పక్షాన నిలబడి పోరాడగల నాయకుడు అన్నారు తీన్మార్ మల్లన్న చట్టసభల్లో అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లో పట్టబద్రులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తాడని జరగబోయే ఉప ఎన్నికల్లో పట్టభద్రుల మొదటి ఓటును వేసి మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు



# రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు




**వీణవంక, ( కరీంనగర్ జిల్లా). నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశానికి ఇంటర్నెట్ మొబైల్ రంగాలను పరిచయం చేసిన రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే మహోన్నతమైన వ్యక్తి రాజీవ్ గాంధీ గారు నేడు మన మధ్యలో లేకపోవడం వారి ఆశయాలను వారి కుమారుడైన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తోని ప్రజల మనస్సు గెలుచుకున్నాడు రాబోయే రోజుల లో దేశ ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ నీ చూస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతిరెడ్డి , ఎక్కటి రఘుపాల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య పంజాల సతీష్ గౌడ్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, అడిగోప్పుల సంపత్, నాగిది రామ్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, పాకాల రాం రెడ్డి,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా పై ఉక్కు పాదం మోపండి

➤సీఎం రేవంత్ రెడ్డికి వినతి.

➤ఎన్జీటీ తీర్పు హర్షణీయం..

➤జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి



**జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై అధికారులు, నాయకులు ఒక్కొక్కరుగా మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం వచ్చిందని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానేరు నదిలో ఇసుక త్రవ్వకాలు చట్ట విరుద్ధమని నేడు ఎన్జీటీ తీర్పులో పేర్కొనడం హర్షనీయమని అన్నారు. గత ప్రభుత్వం ఇసుక మాఫియా తో కుమ్మక్కై వేలకోట్ల రూపాయల అక్రమార్కులకు పాల్పడిందని ఆయన పేర్కొన్నారు. డీసిల్టేషన్ పేరుతో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా తాను రైతాంగం పక్షాన ఉద్యమించానని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం అండదండలతో మానేరులో ఇసుక విధ్వంసానికి పాల్పడుతూ కాంట్రాక్టర్లు వేలకోట్ల అక్రమార్చనకు పాల్పడి, తీర ప్రాంత రైతాంగ ఉపాధులను దారుణంగా దెబ్బతీశారని వాపోయారు. ఇసుక కాంట్రాక్టర్ల వేలకోట్ల అక్రమార్జనలను తాను సాక్ష్యాలతో సీఎంకు అందజేశానని, విచారణ జరుగుతున్నదని తెలిపారు. ఎన్జీటీ ఇచ్చిన తీర్పు గత ప్రభుత్వానికి చెంప పెట్టని ఆయన తెలిపారు. ఎన్జీటీ తీర్పు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి గతంలో తనుగుల వద్ద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇసుక మాఫియా పై ఉక్కు పాదం మోపాలని.. అంతే కాకుండా ఎన్జీటీ విధించిన 50 కోట్ల జరిమాన అక్రమాలకు పాల్పడిన అధికారుల నుండి వసూలు చేసి మానేరు తీర ప్రాంత బాధిత రైతాంగానికి నష్ట పరిహారంగా చెల్లించాలని ఆయన కోరారు. పర్యావరణ విధ్వంసానికి పాల్పడితే తమ ప్రభుత్వం తగిన గుణపాఠం చెబుతుందని ఆయన ఇసుకాసురులను హెచ్చరించారు. ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమకారుల పై గత ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. మొక్కవోని ధైర్యంతో న్యాయ పోరాటాన్ని కొనసాగించి విజయం సాధించిన మానేరు పరిరక్షణ సమితి నాయకులు సంధి సురేందర్ రెడ్డి, చిటికేసి సతీష్ కుమార్ లను ఆయన అభినందించారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

➤మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిట్టి మారుతి

**నిజాంపేట, నేటిధాత్రి:**
దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు భారత దేశ దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిట్టి మారుతి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీ రంగం అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని, ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నసీరోద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు పంజా మహేందర్, సత్యనారాయణ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నరేందర్ లింగం గౌడ్, కొమ్మట సత్యనారాయణ, కొమ్మట బాబు, లక్ష్మణ్ గౌడ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# గోశాల గోమాతలకు దాణా బస్తాల వితరణ

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాలను భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్ కుమారుడు బుర్ర వినోద్ గౌడ్ మంగళవారం ఆలయానికి దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన శ్రీనివాస్ గౌడ్ వినోద్ గౌడ్ లకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది ఈ కార్యక్రమంలో యాంసాని రాజు హనుమాన్ మాల ధారణ భక్తులు పాల్గొన్నారు



# జైపూర్ మండలంలోని పలు గ్రామాలలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ రాహుల్

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం,కుందారం, గంగి పెల్లి, దుబ్బ పల్లి మరియు వెంకట్రావుపల్లి గ్రామాలలో మంగళవారం రోజున అడిషనల్ కలెక్టర్ రాహుల్ పర్యటించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ఈ గ్రామాలలోని పాఠశాలలను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా పాఠశాలలన్నీ ఖాళీగా ఉండడం జరుగుతుంది. కనుక చేసుకోవలసిన మరమ్మత్తులు ఉన్న ,నూతన గదుల నిర్మాణం గానీ, మరుగుదొడ్ల నిర్మాణం గానీ, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను శుభ్రపరచడం గాని, నీటి సదుపాయాలని సరి చేసుకోవడం గానీ, నూతనంగా రంగులు వేసుకోవడం లాంటి కార్యక్రమాలన్నీ మే 31 లోగా పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. అలాగే పాఠశాలలో ,పరిసరాలలో మద్యపానం,ధూమపానం లాంటి అసాంఘిక చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాహుల్, జైపూర్ ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఇరిగేషన్ జేఈ శశాంక్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం


**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలోమంగళ వారం రోజున వరంగల్, ఖమ్మం,నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆభ్యర్థి కొసం భారతీయ జనతా పార్టీ బలపరిచిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది అనంతరం బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రజా జీవితానికి అంకితమై ఎన్నో ఒడిదుడుకులు ఏర్పరచుకొని విద్యార్థి దశ నుండి విద్యార్థి సమస్యల కోసం పోరాటం చేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమంలో కూడా క్రియాశీలంగా వ్యవహరించారని ఒకే పార్టీని నమ్ముకుని నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తిలో ప్రేమేందర్ రెడ్డని ఆయన తన 40 ఏళ్ల ప్రస్థానంలో ఎందరో సమస్యలు పరిష్కరించరని మేధావులు ఒకసారి ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించి ఈ రాష్ట్రం నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఒక బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ సాద సదానందం యువ మోర్చ మండలాధ్యక్షుడు మైద శ్రీకాంత్ కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు రాయని శ్రీనివాస్ ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కింసారపు ప్రభాకర్ చింతల రాజేందర్ లటికే స్వామి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

♦వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డివిజనల్ పంచాయతీ అధికారి

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి సోమవారం రోజున గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ యందు ఇచ్చిన ఆదేశములనుసారంగా మంగళవారం రోజున మంచిర్యాల డివిజనల్ పంచాయతీ అధికారి జైపూర్ మండల పంచాయతీ అధికారితో, జైపూర్ మండల పంచాయితీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అధికారులకు కొన్ని కీలక సలహాలను సూచనలను తెలుపడం జరిగింది. గ్రామ స్థాయిలో గల అన్ని రహదారులను నిరంతరం శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ,అలాగే రోడ్లకు ఇరువైపులా ఎలాంటి పిచ్చి మొక్కలు,డ్రై వేస్ట్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసేలా చూడాలని,ఎవరైనా నిబంధన లను ఉల్లంఘిస్తే వారిపై ఫైన్ వేసేలా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే బృహత్ పల్లె ప్రకృతి వనాలు,పల్లె ప్రకృతి వనాలు అన్ని ప్రాపర్ గా మెయింటెన్ చెయ్యాలని,ఎలాంటి నిర్లక్ష్యము చేయకూడదని తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్థాయిలో గల వైకుంఠ దామం, డంపింగ్ యార్డ్ , పల్లె ప్రకృతి వనాలు వున్న చోట బయో ఫెన్సింగ్ వుండేటట్లు చూసుకోవాలని అనగా గోరింట, కచ్చకాయ,వెదురు చెట్లను పరిసర ప్రాంతాల్లో నాటాలని, వైకుంఠ దామంలో ఎలక్ట్రిఫికేషన్, వాటర్ ఫెసిలిటీ వుండేలా చూసుకోవాలనీ తెలియజేయడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ముఖ్యముగా డ్రింకింగ్ వాటర్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే యాప్లో భాగముగా ఎప్పటికప్పుడు నిర్ణీత కాలవ్యవధిలో విషయాలన్నింటిని అప్డేట్ చెయ్యాలని,డ్రింకింగ్ వాటర్ కు సంబంధించిన 7 రిజిస్టర్లను మెయింటెన్ చెయ్యాలని తెలిపారు. అలాగే ,ప్రతి గ్రామ పంచాయతీ లో కంపోస్టు నెలకు 100 చొప్పున సంవత్స రమునకు 1200 కేజీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, డ్రై వేస్ట్, వెట్ వేస్ట్ కలెక్షన్ నిరంతరం జరిగేలా చేస్తూ గ్రామ పంచాయతీ కి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యముగా ఈ నెలాఖరులోపు ఉన్నతాధికారులు తనిఖీలలో, పరిశీలనలో భాగముగా వచ్చే అవకాశం వున్నందున శానిటేషన్, సెగ్రియేషన్, డ్రై వేస్ట్ వెట్ వేస్ట్ కలెక్షన్ జరిగేలా చూడాలని, పరిసర ప్రాంతాల్లో ఎచ్చట అన్వాంటెడ్ బుషస్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేబర్ మొబైలిజేషన్ చెయ్యాలని, ప్రిన్సిపాల్ సెక్రటరీ గారి పర్యటన ఉన్నందున గ్రామ పంచాయితీలలో పారిశుద్యం మరియు ప్రభుత్వ అసెట్ లను శుభ్రంగా ఉంచాలని సూచించడం జరిగింది. పంచాయితీ కార్యదర్శులు ఉదయం 6:00 గం.లకు విధులకు హాజరై ఎంపీడబ్ల్యు వర్కర్ల ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ,పెండింగ్ లో ఉన్న ట్రేడ్ లైసెన్సులు 2, 3 రోజుల్లోగా రినివల్ చేయాలని, ట్రేడ్ లైసెన్స్ తీసుకోని షాపుల వారికి నోటీసులు అందజేసి ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా చూడాలని సూచించడం జరిగింది.త్రాగు నీటికి సంబందించిన 7 రిజిష్టర్లు మరియు ఈజీఎస్ కు సంబందించిన 7 రిజిష్టర్లు అప్డేట్ చేసి మండల పంచాయితీ అధికారి, జైపూర్ గారికి చూపించిన తరువాతనే ఈరోజు పంచాయితీ కార్యదర్శులు తమ విధులను ముగించాలని, లేనియెడల తగు చర్యలకు భాద్యులగుదురని తెలియజేయడం జరిగింది. పైన పేర్కొనబడిన విధముగా నిరంతరం పరిశీలిస్తూ ఎలాంటి ఆటంకములు దొర్లకుండా గ్రామ పంచాయతీని అభ్యున్నతి పథములో నడిపించే భాధ్యత పంచాయతీ కార్యదర్శులపైన ఆధారపడి ఉందని అలాగే అన్ని రకాల రికార్డు లు వ్రాసి గ్రామ పంచాయితీలలో ఉంచాలనీ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డివిజనల్ పంచాయతీ అధికారి, జైపూర్ మండల పంచాయతీ అధికారి, జైపూర్ మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# కేటీఆర్ సదస్సును విజయవంతం చేయాలి

➤ఎమ్మెల్సీ ఎన్నికల దుగ్గొండి మండల ఇంచార్జీ,ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్



**నర్సంపేట, నేటిధాత్రి:**
వరంగల్ ,నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా భాగంగా బుధవారం నర్సంపేటకు వస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు సదస్సును విజయవంతం చేయాలని దుగ్గొండి మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ,ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రాజ్యతండ,మధిర, చాపలబండ,మందపల్లి,గిర్నిబావి, పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏనుగుల రాకేష్ రెడ్డి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగ నియామకాలకు కూడ మేమే భర్తీ చేశామని చెప్పుకుంట్టున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉండాలన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మేరకు ఉద్యోగ క్యాలెండర్ ను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కొమల భద్రయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకుడు గుండెకారి రంగారావు, గోనె రాజు, చాంద్ పాషా,మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ గౌడ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో కన్నప్ప టీం

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు అండ్ మోహన్ బాబు టీం నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా కన్నప్ప విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా కన్నప్ప టీం కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో సందడి చేసింది. కన్నప్ప టీజర్ స్పెషల్ స్క్రీనింగ్ తర్వాత అంతర్జాతీయ పంపిణీదారులు, ప్రేక్షకులతోపాటు టీజర్‌ను చూసిన ప్రతి ఒక్కరి నుండి విశేషమైన సానుకూల స్పందన వచ్చినట్టు తాజా అప్‌డేట్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. విష్ణు, మోహన్ బాబు, ప్రభుదేవా, వెరోనికా బ్లాక్ అండ్ వైట్ కాస్ట్యూమ్స్‌లో రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. తాజా అప్‌డేట్ ప్రకారం కన్నప్ప తెలుగు టీజర్ మే 30న హైదరాబాద్‌లోని ఓ పాపులర్ థియేటర్‌లో స్క్రీనింగ్ కానుంది. జూన్ 13న టీజర్‌ను డిజిటల్‌గా లాంఛ్ చేయనున్నారు. విష్ణు చేతిలో ఖడ్గం పట్టుకొని సమరంలో ఉన్న కన్నప్ప పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. క్లాస్, మాస్, యాక్షన్ హీరోగా పాపులారిటీ సంపాదించిన బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ కన్నప్పలో కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ మూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.



# గాడ్‌ఫాదర్ దర్శకుడితో ఇంకోసారి చిరంజీవి

చిరంజీవి 'గాడ్‌ఫాదర్' సినిమా చూసినవారందరూ దర్శకుడు మోహన్‌రాజా టక్స్టైలిష్ మేకింగ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. చిరంజీవిని



'గాడ్‌ఫాదర్'గా చూపించడంలో వందశాతం సఫలీకృతుడయ్యారు డైరెక్టర్ మోహన్‌రాజా. అందుకే ఫలితానికి అతీతంగా అతనిపై ప్రశంసల వర్షం కురిపించారు మెగాస్టార్. ఆ ఇష్టంతోనే మరో అవకాశం కూడా ఇచ్చేసినట్టు ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కుమార్తె సుస్మిత పేరిట ఏర్పాటు చేసిన కొత్త నిర్మాణ సంస్థలో చిరంజీవి సినిమా చేయనున్నట్టు గతంలో ప్రకటించారు. ఆ సంస్థ నిర్మించే తొలి చిత్రానికి కల్యాణ్‌కృష్ణ దర్శకత్వం వహించనున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత దీనికి సంబంధించిన విషయాలేం బయటకు రాలేదు. అందుతున్న సమాచారం మేరకు ఈ సంస్థ తొలి చిత్రాన్ని తెరకెక్కించే బాధ్యతను మోహన్‌రాజాకు అప్పగించినట్లు తెలుస్తున్నది. స్క్రిప్ట్ నెరేషన్ పూర్తయిందని, చిరంజీవి కూడా పచ్చజెండా ఊపేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన వివరాలు వెల్లడికానున్నాయ్.







# ప్రభాస్ కల్కి 2898 ఏడీ ఈవెంట్ షురూ టైం ఇదే

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. టాప్ బ్యానర్ వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం నుంచి మేకర్స్ ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ సినీ జనాల్లో ఆసక్తిని పెంచుతున్నారు. కాగా ఈ మూవీలో ప్రభాస్ భైరవ పాత్రలో నటిస్తుండగా.. ప్రభాస్ క్లోజ్ ఫ్రెండ్ బుజ్జిగా కారు కనిపించనుందని తెలిసిందే. తాజాగా %దీబయియఅ తీవజవశ్రీఫ్అశీఅ% ఈవెంట్ అప్‌డేట్ వచ్చింది. మా బుజ్జి, భైరవను కలవండి.. అంటూ రామోజీఫిలిం సిటీలో రేపు సాయంత్రం 5 గంటలకు ఈవెంట్ నిర్వహించబోతున్నాం. ఇండియాలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ ప్రమోషనల్ ఈవెంట్‌గా ఈ కార్యక్రమం ఉండబోతుందని తెలియజేశారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా మారాయి. పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమసౌత్‌తో కల్కి 2898 ఏడీ టీం మ్యూజికల్ జర్నీ షురూ చేస్తుందని మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. బీటౌన్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

# ఆలోచనా ధోరణి మారాలి



ఆధునిక సమాజంలో శరీరాకృతి, వర్ణం ఆధారంగా కనబరిచే వివక్షను అంతం చేయాలని కోరింది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. బాడీషేమింగ్ (శరీరాకృతిని అవహేళన చేయడం) అత్యంత హేయమైన చర్య అని ఆమె అభిప్రాయపడింది. అందం, వర్ణం వంటి విషయాలతో సంబంధం లేకుండా మంచి గుణం ఆధారంగానే వ్యక్తులకు విలువనివ్వాలని చెప్పింది. సీతారామం, హాయ్ నాన్న వంటి చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైన ఈ మరాఠీ సుందరి ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో మంచి అవకాశాలను దక్కించుకుంటున్నది. ఈ నేపథ్యంలో సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి డాలీసింగ్‌కు మద్దతుగా మృణాల్ ఠాకూర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలపై సోషల్‌మీడియాలో ప్రశంసలొస్తున్నాయి. శారీరక ఆకృతిలో క్రమంగా చోటు చేసుకునే హెచ్చుతగ్గుల వల్ల తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని డాలీసింగ్ సోషల్‌మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఆమెకు మద్దతుగా నిలిచింది మృణాల్ ఠాకూర్. 'శరీరాకృతిపై చేసే అవహేళన క్షమించరానిది. ఈ విషయంలో ప్రజల ఆలోచనా ధోరణి మారాలి. శరీరం గురించి కాదు మంచి మనసు గురించి మాత్రమే ఆలోచించాలి' అని మృణాల్ ఠాకూర్ పేర్కొంది.

# ఎన్టీఆర్-నీల్ సినిమా షూటింగ్ ఆగస్ట్‌లో షురూ

ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ కాంబినేషన్ ప్రకటన వచ్చిన నాటినుంచీ.. సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా.. థియేటర్లలో సినిమాను ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు, సినీప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వారి ఎదురు చూపులు ఫలించాయి. ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చేసింది. 'ఎన్టీఆర్‌నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్టు సోమవారం మేకర్స్ ప్రకటించారు. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ సినిమా షూటింగ్‌ను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించనున్నట్టు అభిమానులకు తీపి కబురు చెప్పారు మేకర్స్. ప్రస్తుతం ప్రశాంత్‌నీల్ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారట. అది కూడా చివరిదశకు చేరుకుందట. తారక్ మాస్ ఇమేజ్‌ని దృష్టిలోపెట్టుకొని, 'కేజీఎఫ్' ఫ్రాంచైజీకి దీటుగా భారీ స్కేల్‌తో, అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ చెబుతున్నారు. మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందనుంది. సినీప్రియులు, అభిమానుల అంచనాలను మించేలా ఈ సినిమా ఉండబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు.



